ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.10.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. హర్యానా శాసన సభ ఎన్నికల్లో ఈరోజు ఒకే విడతలో పోలింగ్ జరుగుతోంది. ఉదయం 11 గంటల సమయానికి 22 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలో పర్యటించి అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
3. జమ్మూ కాశ్మీర్ లో కుప్వార జిల్లాలో సరిహద్దు వద్ద చొరబాటు యత్నాన్ని భద్రతా దళాలు భంగ పరిచాయి.
4. Mpox వ్యాధికి తొలి డయాగ్నొస్టిక్ పరీక్షను ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO ఆమోదించింది.

**HARYANA VOTER TURN OUT:** హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఈరోజు ఒకే విడతలో పోలింగ్ జరుగుతోంది 90 నియోజకవర్గాల్లో ఈ ఉదయం 11 సమయానికి 22.70% సగటు పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. 1,031 మంది అభ్యర్థుల రాజకీయ భవితవ్యాన్ని రెండు కోట్ల మూడు లక్షల మందికి పైగా ఓటర్లు ఈరోజు తేల్చనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20,632 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ తో పాటు తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో, ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పోలీసులు రాష్ట్రంలో నిఘా ఉంచుతారని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శత్రుజీత్ కపూర్ చెప్పారు . ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు వేయాలని ప్రజాస్వామ్య ఉత్సవంలో మనస్ఫూర్తిగా పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్ర మో దీ పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ఈమెరకు ఒక సందేశమిస్తూ మో దీ రాష్ట్రంలో తొలిసారిగా ఓటు వేస్తున్న యువ ఓటర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

**PM MAHARASHTRA VISIT**: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు మహారాష్ట్రలో పర్యటించనున్నారు. వాషింగ్ లో ప్రధానమంత్రి 7,500 కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ ప్రాజెక్లను జాతికి అంకితం చేస్తారు .

వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద ఈ ప్రాజెక్టులను రూపొందించారు . ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ పథకాల కింద 1,920 కోట్ల రూపాయల నిధులను లబ్ధిదారులకు ఆయన విడుదల చేస్తారు . మహారాష్ట్రలో ముఖ్యమంత్రి కృషి వాహిని యోజన కింద 19 సమక్షం గల ఐదు సోలార్ పార్కులను ఆయన జాతికి అంకితం చేస్తారు. పానీలో ప్రధానమంత్రి మెట్రో రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు . 12,200 కోట్ల రూపాయల ఖర్చుతో పని ఇంటిగ్రల్ రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను నిర్మించనున్నారు. నవీ ముంబై ఎయిర్పోర్ట్ ఇన్ఫ్లెన్స్ నోటిఫికేషన్ మొదటి విడతకు మోడీ ఈరోజు శంకుస్థాపన చేస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో త్వరలో ఐదు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని , 'మేడ్ ఇన్ ఇండియా ' చిప్లను ప్రపంచానికి అందుబాటులోకి తీసుకువస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. న్యూఢిల్లీలో కౌటిల్య (ఎకనామిక్ కాన్క్లేవ్) ఆర్థిక సదస్సు లో ప్రసంగించిన ప్రధానమంత్రి, భారతదేశం మొబైల్ ఫోన్ల దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఉత్పత్తిదారుగా మారిందని అన్నారు. భారతదేశంలో అన్ని రంగాలలో పెట్టుబడి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని , ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని మోదీ గుర్తు చేశారు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో భారతదేశ సామర్థ్యం గురించి చర్చ జరుగుతోందని , ప్రపంచం భారతదేశాన్ని ఎలా విశ్వసిస్తుందో ఇది తెలియజేస్తోందని ఆయన అన్నారు. డిజిటల్ లావాదేవీల్లో సగం భారతదేశంలోనే జరుగుతున్నాయని , ద్విచక్ర వాహనాలు , ట్రాక్టర్ల తయారీలో దేశం అతిపెద్దదని , మొబైల్ ఫోన్ల తయారీలో రెండవ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. సంస్కరణలు, మెరుగైన పనితీరు, పరివర్తన ప్రభుత్వానికి మార్గదర్శక మంత్రమని మోదీ నొక్కి చెప్పారు.

**NSD**

**REV J&K-INFILTRATION BID:** జమ్మూ కాశ్మీర్లోని ఉత్తర కాశ్మీర్లో కుప్వారా జిల్లాలో ఈరోజు ఉగ్రవాదుల చొరపాటు యత్నాన్ని భద్రతా దళాలు భంగపరిచి ఇద్దరు ఉగ్రవాదులను హత మార్చాయి . శ్రీనగర్ కు చెందిన చినార్ కోర్ ఈ విషయం తెలియజేస్తూ గూడచర్య సమాచారం అందుకున్న భారత సైన్యం, జమ్మూ కాశ్మీర్ పోలీసుల సంయుక్త దళం కుప్వారాలోని గూగల్ దార్ లో గాలింపు ప్రారంభించిందని , అప్రమత్తంగా ఉన్న సైనికులు ఆ ప్రాంతంలో అనుమానాస్పదమైన కదలికలను గమనించి ఉగ్రవాదులపై కాల్పులు జరిపారని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉగ్రవాదుల దాడిని భద్రత దళాలు తిప్పి కొట్టడంతో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. భద్రత దళాలు ఘటనా స్థలంలో యుద్ధానికి ఉపయోగపడే అనేక సరంజామా సామాగ్రిని కనుగొన్నట్లు తెలుస్తోంది . కడపటి వార్తలు అందేసరికి గాలింపు కొనసాగుతోంది మరిన్ని వివరాలు అందవలసి ఉంది.

**NSD**

**CHHATTISGARH-MAOISTS BODIES RECOVER:** చత్తీస్గఢ్లో నిన్న దాని సేవడ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్ స్థలం నుంచి మరో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి . దీంతో అబూ ప్రాంతంలో నిన్న జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టుల సంఖ్య 31కి పెరిగింది . నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో నిన్న జరిగిన ఎదురు కల్పుల్లో అనేకమంది మరణించారు . జిల్లా రిజర్వ్ ఘాట్ ప్రత్యేకత బృందం ఆ ప్రాంతంలో గాలింపు జరుపుతూ ఉండగా మావోయిస్టు వారిపై కాల్పులు ప్రారంభించడంతో ఎన్కౌంటర్ జరిగింది. ఘటన స్థల నుంచి అనేక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు . ఆ ప్రాంతానికి సిఆర్పిఎఫ్ జిల్లా రజట్ కార్డ్ కి చెందిన అదనపు దళాలను కూడా తరలించారు గాలింపు కొనసాగుతోంది.

**NSD**

**IA-JEM SEARCHES**: జమ్మూ కాశ్మీర్ ఉత్తరప్రదేశ్ అస్సాం ఢిల్లీలో అనేక ప్రదేశాల్లో జాతెయ దర్యాప్తు సంస్థ ఈరోజు సోదాలు నిర్వహిస్తోంది. జెషే మొహమ్మద్ కి చెందిన కార్యకలాపాలకి సంబంధించిన కేసులో 22 ప్రదేశాల్లో ఈ సోదాలు చేపట్టారు.

**NSD**

**MEA SAARC WEST ASIA:** ప్రాంతీయ సహకారం , ప్రాంతీయ అనుసంధానానికి భారతదేశం ఎంతో ప్రాముఖ్యతనిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈరోజు పేర్కొంది. న్యూఢిల్లీలో మీడియాను ఉద్దేశించి విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ , బిమ్స్ టెక్కు భారత్ ప్రోత్సాహం ఇచ్చిందని అన్నారు. సార్క్ పై జైస్వాల్ మాట్లాడుతూ ... న్యూఢిల్లీ ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటుందని, అయితే సార్క్ సహకారం ముందుకు సాగకపోవడానికి కారణం అందరికీ తెలుసునని అన్నారు. సార్క్ ను నిలిపివేసే పనులకు ఒక దేశానికి నిర్దిష్ట మార్గం ఉందని ఆ ప్రతినిధి పాకిస్తాన్ను ప్రస్తావించారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై జైస్వాల్ మాట్లాడుతూ, ఈ వివాదం మరింత విస్తృతం కాకూడదని అన్నారు. ప్రస్తుతానికి, ఇజ్రాయెల్, ఇరాన్, ఇతర దేశాల నుండి విమానాలు నడుస్తున్నాయని , ప్రజలు బయలుదేరాలనుకుంటే వారికి అవకాశం ఉందని ఆయన అన్నారు.

**NSD**

**REV NAGPUR KIREN RIJIJU PC**: ముస్లిం సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఉద్ఘాటించారు. నిన్న నాగపూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రిజిజు ప్రసంగిస్తూ - రానున్న శీతాకాల సమావేశాల్లో

జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురానున్నట్లు తెలిపారు. సంపన్న ముస్లిం వర్గాలు వక్ఫ్ లోని కీలక ఆస్తులను స్వాధీనం చేసుకు ని, ముస్లిం సమాజంలోని అట్టడుగు వర్గాలకు ప్రయోజనాలను దూరం చేశారని మంత్రి అన్నారు.

**NSD**

**REV WHO-MPOX:** ఎం పాక్స్ వ్యాధికి సంబంధించిన తొలి డయాగ్నస్టిక్ పరీక్షను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించింది. ఈ పరీక్షను అత్యవసరంగా ఉపయోగించేందుకు ఇచ్చిన అనుమతి వల్ల Mపాక్స్ వ్యాధి వ్యాప్తి చెందుతున్న దేశాల్లో డయాగ్నస్టిక్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని త్వరితగతిన సరైన రోగ నిర్ధారణ అవసరం ఉన్నచోట ఈ పరీక్ష పనికి వస్తుందని తెలుస్తోంది . ఇంతవరకు ఆఫ్రికాలో 30 వేలకు పైగా Mపాక్స్ కేసులు నమోదు కాగా, 800 మందికి పైగా మరణించారు. ఆఫ్రికా యూనియన్ వ్యాధి నియంత్రణ కేంద్రం 16 దేశాల్లో ఈ వ్యాధిని కనుగొన్నారని, అతి తీవ్రమైన ప్రభావం కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్ దేశంలో కనిపించిందని తెలియజేసింది. మనుషులకు వ్యాపించే Mపాక్స్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే ప్రమాదం ఉంది . జ్వరం కండరాల నొప్పులు శరీరం మీద పెద్ద బొబ్బలు మొదలైన లక్షణాలు ఈ వ్యాధిలో పొడచూపుతాయి.

**NSD**

**DAY PAKISTAN-PROTEST**: పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ భద్రత బాధ్యతలను పాకిస్తాన్ సైన్యానికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది . రాజధాని ఇస్లామాబాద్ లోనూ తీవ్రమైన నిరసన ప్రదర్శనలో ఘర్షణలు , అరెస్టులు , ఇంటర్నెట్ బ్లాక్ చేసిన నేపథ్యంలో క్షణంక్షణం మారిపోతున్న భద్రత పరిస్థితి కారణంగా పాకిస్తాన్ సైన్యానికి భద్రతను అప్పగించాలని నిర్ణయించారు . ఇస్లామాబాద్ లోనూ , రావల్పిండి నగరంలోనూ , పాకిస్తాన్ తెహరీ కే ఇన్సాఫ్ భద్రత దళాలకు మధ్య నిన్నటి నుంచి తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నాయి.

**NSD**

**ISRAEL-WEST BANK:** పశ్చిమ తీరంలో tulkarm నగరంలో ఇజ్రాయిల్ జరిపిన విమాన దాడిలో 18 మంది మరణించారు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మరణాలను ధ్రువీకరించింది tulkarm శరణార్థుల శిబిరంలో అనేకమంది పౌరులు ఉన్న ఒక కెఫే పైన ఈ విమాన దాడి జరిగిందని పాలస్తీనా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నడిచే వఫా వార్తా సంస్థ తెలిపింది. ఈ దాడుల్లో అనేక కుటుంబాలకు చెందిన పిల్లలు వృద్ధులు

మరణించారని ఒక స్థానిక అధికారి చెప్పారు . united nations మానవ హక్కుల కార్యాలయం ఈ దాడిని ఖండించింది.

**NSD**

**PKM DP-I 05.10.2024**

**HARYANA VOTER TURN OUT**

In Haryana, voting is underway for the single-phase Assembly Elections on 90 constituencies. A voter turnout of **22.70** percent was recorded up to **11 AM**. The polling, which began at 7 in the morning, will conclude at 6 in the evening. Over two crore three lakh voters will decide the fate of 1,031 candidates. A total of 20,632 polling stations have been set up across the State. Chief Electoral Officer of the state, Pankaj Agarwal said, adequate security arrangements have been made at all polling stations along with webcasting facility to ensure free, fair, and smooth voting. Prime Minister Narendra Modi has called upon people to cast their votes in record numbers and be a part of this festival of democracy. In a social media post, Mr Modi extended best wishes to all the young voters in the state who are going to exercise their franchise for the first time.

**CB/1149**

**SWATI MP-I 05.10.2024**

**PM MAHARASHTRA VISIT (V/C)**

***In Washim, Prime Minister Modi will also dedicate more than 7 thousand 500 projects to the nation under the Agriculture Infrastructure Fund, worth over 1 thousand 920 crore rupees apart from releasing benefits of the PM Kisan and Namo Shetkari scheme. He will dedicate five solar parks with a total capacity of 19 Megawatt across Maharashtra under Mukhyamantri Saur Krushi Vahini Yojana-2.0. In Thane, Mr. Modi will inaugurate and lay the foundation stone of key metro and road projects including the BKC to Aarey JVLR section of Mumbai Metro Line and will lay the foundation stone of Thane Integral Ring Metro Rail Project to be constructed at the cost of around 12 thousand 200 crore. The Prime Minister will also lay the foundation stone of Elevated Eastern Freeway Extension from Chheda Nagar to Anand Nagar in Thane worth around 3 thousand and 310 crore rupees. Further, he will lay the foundation stone of Phase-1 of Navi Mumbai Airport Influence Notified Area (NAINA) project worth around 2 thousand and 550 crore rupees.***

**Prarthna, Mumbai, Mail,0734 hrs**

**SWATI MP-II 05.10.2024**

**REV WHO-MPOX**

The World Health Organization has announced that it has approved the first

diagnostic test for **Mpox** disease. The emergency use authorisation is expected to significantly enhance diagnostic capacity in countries experiencing mpox outbreaks, where the demand for quick and accurate testing has surged. So far, over 800 people have died from mpox in Africa, with more than 30,000 cases reported. According to the African Union's disease control center, the disease has been detected in 16 countries, with the most severe impact seen in the Democratic Republic of Congo. Mpox is caused by a virus transmitted to humans from infected animals and can spread between people through close physical contact. Symptoms include fever, muscle aches, and large boil-like skin lesions. <><><>**MANIK/NET/0714**

**PKM::KR DP-II 05.10.2024**

**DAY PAKISTAN-PROTEST**

In Pakistan, the government of Pakistan has decided to hand over the security of the capital, Islamabad to the Pakistan Army, amid the fast-changing security situation with violent protests, clashes, arrests, cellular services and internet blockades. Islamabad and its twin city Rawalpindi have become battlefields between supporters of Pakistan Tehreek-e-Insaf (PTI) and the security forces yesterday and is expected to continue through the weekend as well. The SCO (Shanghai Cooperation Organization) summit scheduled to be held in Islamabad on 15th and 16th of October, coupled with the fast aggravating security situation on the ground. The army units have taken over security duties in Islamabad. The External Affairs Minister S. Jaishankar will also travel to Islamabad to attend the SCO Summit on 15th and 16th of this month. External Affairs Ministry's Spokesperson Randhir Jaiswal has already confirmed this during a media briefing in Delhi yesterday.

**<><>MAYUR/IANS/1210 HRS**

**S N DAS::AK NP-II 04.09.2024**

**ISRAEL-WEST BANK**

Israeli air strike killed at least 18 people in the occupied West Bank city of Tulkarm. Palestinian health ministry has confirmed the death toll. The Palestinian Authority-run news agency Wafa said the strike had hit a cafe in the Tulkarm refugee camp where many civilians were present. It quoted a local official as saying children and elderly people from several families had been killed in the strike. The UN rights office condemned the attack in a statement today. The Israeli military said the air force had conducted a strike in Tulkarm in a joint operation with its Shin Bet security service, killing the city's Hamas leader and other significant terrorists.

**<><><>VARIOUS SOURCES/0245 HRS**